
# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 132 | గురువారం 15, జనవరి 2026 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

## అంతులేని దోపిడీ!

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో
తవ్వినకొద్దీ వెలుగులోకి అక్రమాలు
ఆడిట్‌లో రెండు రకాల లావాదేవీల్లో తేడాల గుర్తింపు!
ఆయా లావాదేవీలపై తహసీల్దార్ల వివరణ కోరిన
ఉన్నతాధికారులు... వాటిల్లో దోపిడీ జరిగినట్లు
తేలితే స్కామ్ విలువ రూ. వందల కోట్లలోనే..
సీసీఎల్ఏలో పనిచేస్తున్న వారి అండతోనే ఈ బాగోతం?
అధికారుల నిర్లక్ష్యం, సాంకేతికత దుర్వినియోగం,
సిబ్బంది కుమ్మక్కు కోణంలో దర్యాప్తు
చలాన్లను ఎడిట్ చేయకపోతే కచ్చితంగా
హ్యాక్ చేసి ఉంటారనే అనుమానం

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. చలాన్ల ఎడిటింగ్ ద్వారా రూ. 50 కోట్ల ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించిన వ్యవహారంపై జరుగుతున్న దర్యాప్తులో మరిన్ని విస్మయకర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి తదితర జిల్లాల్లో జరిగిన ఈ కుంభకోణంపై ఆరా తీసేందుకు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు రాష్ట్రవ్యాప్తంగా తాజాగా నిర్వహించిన ఆడిట్‌లో రెండు రకాల ..మిగతా 2లో

### నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా...
## ఇంత దౌర్జన్యం అవసరమా?


తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్
రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు."రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తున్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. మంగళవారం రాత్రి రాష్ట్ర ..మిగతా 3లో

## కేటీఆర్ కు మరో గ్లోబల్ ఆహ్వానం

ఏప్రిల్ 4న జరిగే ఇండియా బిజినెస్
కాన్ఫరెన్స్ లో ప్రసంగించాలని ఆహ్వానం
గత 21 ఏళ్లుగా
న్యూయార్క్ లో జరుగుతున్న కాన్ఫరెన్స్
ఇటీవలే హార్వర్డ్ ఇండియా
కాన్ఫరెన్స్ కు కూడా కేటీఆర్ కు ఆహ్వానం


03

### ములుగు జిల్లాపై..
## ఆ వదంతులు నమ్మొద్దు!

ములుగు జిల్లాను తొలగిస్తారనే
ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా
జిల్లాపై తప్పుడు ప్రచారాలు
జరుగుతున్నాయని విమర్శ
జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన
అవసరం లేదని స్పష్టీకరణ


02

### ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును
## తీవ్రంగా ఖండిస్తున్నా

తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్!
ఇది పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య
విలువలపై జరిగిన దాడి అని వ్యాఖ్య
అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి అరెస్ట్
చేయడం దారుణమన్న జగన్
అరెస్ట్ అయిన జర్నలిస్టులను వెంటనే
విడుదల చేయాలని డిమాండ్
రాజ్యాంగాన్ని, చట్టాలను
గౌరవించాలని ప్రభుత్వానికి హితవు


03

### తప్పు చేయకపోతే ఎందుకు
## భయపడుతున్నారు?

మహిళల ప్రతిష్ఠను దెబ్బతీయడాన్ని
ఖండించాలన్న సజ్జనార్
ఉద్దేశపూర్వకంగా దాడులు
ఆందోళనకరమని వ్యాఖ్య
వ్యక్తిత్వంపై దాడి అంటే పురోగతిపై
దాడి చేసినట్లేనని వ్యాఖ్య
అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు
బుక్ చేసుకోవడం ఏంటి?
బ్యాంకాక్ పారిపోయేందుకు
ప్రయత్నిస్తేనే అరెస్ట్ చేశాం
ఎన్టీవీ రిపోర్టర్ల
అరెస్టులపై సీపీ సజ్జనార్



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
మహిళల, రాజకీయ నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇటీవల ఓ మహిళా ఐఏఎస్ అధికారి, ఒక మంత్రిపై మీడియాలో వచ్చిన కథనాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఆయన ..మిగతా 2లో

## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం..

ఉగ్రవాదాన్ని
అరికట్టడంలో 40 ఏళ్లుగా
విఫలమవుతున్నారని ఆగ్రహం
భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా
కేంద్రంగా మారుతోందని ఆరోపణ
భారత్‌ను ఆధారాలు అడుగుతున్న
కెనడా, తాను మాత్రం ఆధారాలు
చూపించడం లేదని విమర్శ



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
కెనడా గడ్డ నుంచి జరుగుతోన్న ఉగ్రవాద కుట్రల గురించి తాము పదేపదే చెబుతున్నప్పటికీ, దానిని ..మిగతా 2లో

## రాజకీయ వికృత క్రీడలో జర్నలిస్టులను బలిచేస్తారా..

ఎన్టీవీ తెలంగాణ ఇన్పుట్
ఎడిటర్ దొంతు రమేశ్ అరెస్ట్
మరో ఇద్దరు జర్నలిస్టులను
అదుపులోకి తీసుకున్న పోలీసులు
అరెస్టులను తీవ్రంగా ఖండించిన
మాజీ మంత్రి హరీశ్ రావు


02

### కేసీఆర్‌ను విమర్శించడానికి
## మేం అవసరం లేదు.

పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని
అప్పులమయం చేశారని ఆరోపణ
కేసీఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నామన్న మంత్రి
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ
అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శించేందుకు తాము అవసరం లేదని, ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరిపోతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల ..మిగతా 2లో



## తక్షణమే ఇరాన్‌ను వీడండి



భారతీయులు వెంటనే ఇరాన్ విడిచి వెళ్లండి..
అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని MEA సూచన..
ఇరాన్‌లో పరిస్థితి దిగజారుతున్న దృష్ట్యా..
టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటన..

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు - విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు - అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5, 2025న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు ..మిగతా 2లో

### జర్నలిస్టుల అరెస్టు ప్రభుత్వానికి
## మంచిది కాదు..

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
మహిళా ఐఏఎస్ అధికారి ప్రతిష్టకు భంగం కలిగించేలా ఇటీవల కథనాలు ప్రసారం చేయడంపై పలు న్యూస్ ఛానళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై సీసీఎస్లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ మొత్తం వ్యవహారంలో నిజాలు నిగ్గుతేల్చేందుకు సీపీ సజ్జనార్ నేతృత్వంలో ప్రభుత్వం 'సిట్' ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తున్న ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను ..మిగతా 2లో

సిట్ సంయమనం పాటించాలి
మీడియా ముసుగులో
వ్యక్తిగత హననం సరికాదు: జగ్గారెడ్డి



# అంతులేని దోపిడీ!




మొదటిపేజీ తరువాయి

ప్రధాన లావాదేవీల్లో తేడాలు గుర్తించినట్లు తెలుస్తోంది.

ఒకే రిజిస్ట్రేషన్ కోసం రెండు చలాన్లు కట్టే వెసులుబాటు ఉండటంతో తక్కువ మొత్తంలో కట్టిన చలాన్‌ను ప్రభుత్వానికి చెల్లించి ఎక్కువ మొత్తంలో కట్టిన చలాన్‌ను వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మరల్చుకున్నారని ఆడిట్‌లో తేలినట్లు సమాచారం. అలాగే సేల్‌డీడ్‌ల రిజిస్ట్రేషన్ తర్వాత వాటిని రద్దు చేసుకున్నట్లు చూపి క్యాన్సిలేషన్ ఫీజు కింద రూ. 2 వేలు చెల్లించి అంతకు ముందు చేసుకున్న రిజిస్ట్రేషన్‌ను కొనసాగిస్తున్నారా అనే సందేహం కూడా ఈ పరిశీలనలో తలెత్తింది.

అయితే ఈ రెండు అంశాల్లో ఏ మేరకు ఏం జరిగిందన్న దానిపై ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ రెండు అంశాల్లో తేడాలున్న లావాదేవీల వివరాలను తహసీల్దార్లకు పంపి వివరణ కోరారు. ఒకవేళ తాజా ఆడిట్‌లో తేలిన ఈ రెండు అంశాల్లోనూ దోపిడీ జరిగినట్లు తేలితే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కుంభకోణం విలువ రూ. వందల కోట్లలో ఉంటుందని రెవెన్యూ శాఖ వర్గాలు అంటున్నాయి.

**నాలుగు స్థానాలు... మూడు కోణాలు**

తాజా కుంభకోణం వెనుక నాలుగు స్థానాల్లో పనిచేసే సిబ్బంది, అధికారులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మీ-సేవా కేంద్రాల నిర్వాహకులు, పోర్టల్ ఆపరేటర్లు, సీసీఎల్ఏ సిబ్బంది పాత్రతోపాటు తహసీల్దార్ల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారణ అయింది.

ఈ నేపథ్యంలోనే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక పరిజ్ఞాన దుర్వినియోగం, సిబ్బంది కుమ్మక్కు అనే మూడు కోణాల్లో దర్యాప్తు వేగవంతమవుతోందని.. స్కామ్ జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్న జనగామ, యాదాద్రి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతోపాటు మిగిలిన చోట్ల జరిగిన లావాదేవీలపైనా దర్యాప్తు జరుపుతున్నామని ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీ వర్గాలు చెబుతున్నాయి.

మరో 4-5 రోజుల్లో అన్ని అంశాలు కొలిక్కి వస్తాయని అంటున్నాయి. అయితే చలాన్ల ఎడిటింగ్ ద్వారానే అక్రమాలు జరిగాయన్నది ఉన్నతాధికారుల ప్రాథమిక అభిప్రాయమైనప్పటికీ అలా జరిగి ఉండకపోతే మాత్రం ఏకంగా పోర్టల్‌ను హ్యాక్ చేసి ప్రభుత్వ సొమ్మును కాజేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ కోణంలోనూ దర్యాప్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?




మొదటిపేజీ తరువాయి

స్పందిస్తూ, మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను ఖండించాలని కోరారు.

మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దూషణలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం అంటే వారి పురోగతిని అడ్డుకోవడమేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తు అంతా మహిళలదేనని గుర్తెరగాలని ఆయన సూచించారు.

## రాజకీయ వికృత క్రీడలో జర్నలిస్టులను బలిచేస్తారా..

- ఎన్టీవీ తెలంగాణ ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేశ్ అరెస్ట్
- ఆయనతో పాటు మరో ఇద్దరు జర్నలిస్టులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజాస్వామ్యంపై దాడేనని ఆరోపణ



హైదరాబాద్, (ప్రజాస్వరం):

న్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణాచారి, సుధీర్‌ల అక్రమ అరెస్టుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై డీజీపీ శివధర్ రెడ్డితో ఫోన్ చేసి మాట్లాడారు. పండుగ సమయంలో అర్ధరాత్రి పూట జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్లి తలుపులు పగులగొట్టి అరెస్టులు చేయడం అవసరమా అని ప్రశ్నించారు.

ప్రొసీజర్ అనుసరించకుండా నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని డీజీపీ శివధర్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులు ఏం క్రిమినల్స్ కాదు టెర్రరిస్టులు కాదు? వారిపట్ల ఎందుకు అంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అడిగారు. వాళ్ల కుటుంబాలు మానసిక వేదనకు గురవుతాయి, పండుగ పూట అరెస్టులు సరికాదని అన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలంటూ హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రేవంత్ సర్కార్ తీరుపై హరీశ్‌రావు మండిపడ్డారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల అరెస్టు ప్రభుత్వానికి మంచిది కాదు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. అదే ఛానల్‌కు చెందిన మరో ఇద్దరు రిపోర్టర్లు పరిపూర్ణాచారి, సుధీర్‌లను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

జర్నలిస్టులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం మంచి పద్ధతి కాదని, ఇది ప్రభుత్వానికి ఇబ్బందుకు వస్తాయని, సిట్ అధికారులు సంయమనం పాటించాలని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కొన్ని చానల్స్ లో మంత్రుల మీద, ఉన్నతాధికారుల మీద వ్యక్తిగతంగా ఆధారాలు లేకుండా కించపరిచే విధంగా కథనాలు వచ్చాయి. ఆ విషయంలో తాను కూడా తీవ్రంగా స్పందించానని గుర్తు చేశారు. అలాంటి వార్తలు వేయడం సమాజానికి మంచిది కాదని, మంత్రులు, ఐఏఎస్ అధికారులు కావడానికి వాళ్ళు ఎంత కష్టపడ్డారో వారి జీవితాలను ఇలా ప్రసారం చేయడం దుర్మార్గమని ఖండించినట్లు గుర్తు చేశారు. అయితే ఈ వార్తల నేపథ్యంలో అసలు విషయాలు ఏమిటి..? ఎవరు దీనికి సూత్రధారులు అని తెలుసుకోవడానికి ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేసి విచారణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇది మంచిదే.. సిట్ కూడా సజ్జనార్ లాంటి సీనియర్ అధికారితో వేయడంతో నిజాలు బయటకు వస్తాయన్నారు. ఇలాంటి వార్తలు రాయడాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిందేనని, ఒక మహిళా అధికారిపై ఇలా వేయడాన్ని ఎవరు సమర్థించరన్నారు. కానీ సిట్ అధికారులు ఈ విషయంలో చాలా సంయమనం పాటించాలని విజ్ఞప్తి జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.

అధికారులు ఎవరి మీద అయితే అనుమానం ఉన్నదో, ఎవరినైతే మీరు విచారణ చేయాలని అనుకుంటున్నారో వాళ్లకు నోటీసులు ఇచ్చి విచారణ పిలిస్తే చాలా బాగుండేదని అభిప్రాయ పడ్డారు. కానీ పండుగ పూట సీనియర్ జర్నలిస్ట్లను విచారణ పేరుతో మధ్యరాత్రి అరెస్టులు చేసి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వం కొంత ఇబ్బందుల పాలు అవుతుందని, రాష్ట్రంలో జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారన్న వార్త ఒక భయాందోళనకు గురి అవుతుందన్నారు. ఇది ప్రతిపక్షాలకు అస్త్రంగా ఉపయోగేపడే పరిస్థితి ఉందని, అందువల్ల సిట్ అధికారులు చాలా కూల్ మైండ్ తో సంయమనం పాటించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అటు అధికారులకు న్యాయం జరగాలి, ఇలాంటివి మళ్ళీ జరగకుండా చూడాలన్నారు. అదే సమయంలో భయాందోళనకు గురి కాకుండా చూడాలని జగ్గారెడ్డి కోరారు.



## తక్షణమే ఇరాన్‌ను వీడండి

మొదటిపేజీ తరువాయి

అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.

ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు మరియు PIOలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ - పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి - ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు.

ఇక, భారత రాయబార కార్యాలయం కూడా అత్యవసర నంబర్లను జారీ చేసింది. రాయబార కార్యాలయం ప్రకారం, భారత పౌరులు ఈ క్రింది మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చు: +989128109115, +989128109109, +989128109102, మరియు +98932179359 నంబర్లను సంప్రదించాలని పేర్కొంది.. కాగా, ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## ములుగు జిల్లాపై.. ఆ వదంతులు నమ్మొద్దు!

- ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
- పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని విమర్శ
- జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ



హైదరాబాద్, (ప్రజాస్వరం):

ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది. ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

## 40 ఏళ్లుగా ఉగ్రవాదంపై కెనడాకు చెబుతున్నాం..



మొదటిపేజీ తరువాయి

అరికట్టడంలో కెనడా 40 సంవత్సరాలుగా విఫలమవుతోందని కెనడాలోని భారత హైకమిషనర్ దినేశ్ పట్నాయక్ విమర్శించారు. భారత్ వ్యతిరేక కుట్రలకు ఒట్టావా కేంద్రంగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కెనడా మీడియా సంస్థ సీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్‌పై ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. నాలుగు దశాబ్దాలుగా కెనడా దేశాధినేతలు ఎవరైనా ఉగ్రవాద కట్టడికి చర్యలు చేపట్టారా అని ప్రశ్నించారు. భారత్ ఆధారాలు సమర్పించిన వివిధ కేసుల్లో ఒక్కరికైనా శిక్ష పడిందా అని నిలదీశారు.

ఉగ్రవాదం విషయంలో కెనడా ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తోందని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదుల గురించి భారత్ మాట్లాడినప్పుడు ఆధారాలు కావాలని డిమాండ్ చేస్తోన్న కెనడా ప్రభుత్వం, మన దేశంపై ఆరోపణలు చేసినప్పుడు మాత్రం ఆధారాలు చూపించడం లేదని అన్నారు.

నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్రపై కచ్చితమైన సమాచారం ఉందని కెనడా చెబుతున్నప్పుడు, అందుకు తగిన ఆధారాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడాలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదయిందని, కానీ భారత ప్రభుత్వంపై ఎలాంటి అభియోగాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

## కేసీఆర్‌ను విమర్శించడానికి మేం అవసరం లేదు.

మొదటిపేజీ తరువాయి

అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.

అప్పులు తీరుస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కేసీఆర్ మాత్రం ఏదో ఒకరోజు మాత్రమే పనుల కోసం సమయం కేటాయించారని విమర్శించారు. అందుకే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. వివిధ పథకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. మరో ఇరవై రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలిచామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారని, పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు.



# కేటీఆర్ కు మరో గ్లోబల్ ఆహ్వానం

- **ఏప్రిల్ 4న జరిగే ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ లో ప్రసంగించాలని ఆహ్వానం**
- **గత 21 ఏళ్లుగా న్యూయార్క్ లో జరుగుతున్న కాన్ఫరెన్స్**
- **ఇటీవలే హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్ కు కూడా కేటీఆర్ కు ఆహ్వానం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం దక్కింది. అమెరికాలోని న్యూయార్క్‌లోని ప్రతిష్ఠాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్ లో ఏప్రిల్ 4న జరిగే 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ లో ప్రసంగించాలని ఆయనకు ఆహ్వానం అందింది.
ఈ సదస్సును సౌత్ ఏషియన్ బిజినెస్ అసోసియేషన్ (SABA) విద్యార్థి విభాగం నిర్వహిస్తోంది. గత 21 ఏళ్లుగా న్యూయార్క్‌లో జరుగుతున్న ఈ కాన్ఫరెన్స్ ప్రపంచంలోనే భారతదేశ వ్యాపారం, ఆవిష్కరణలు, విధానాలు, సుస్థిర అభివృద్ధి, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై మేధోమధనం జరిగే అత్యున్నత వేదికల్లో ఒకటి. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రవాస భారతీయులు కలిసి గ్లోబల్ ఎకానమీలో భారత్ పాత్రను చర్చించే ప్రతిష్ఠాత్మక ఈవెంట్ ఇది.
కేటీఆర్ మంత్రిగా చేసిన కృషి, తెలంగాణను ప్రపంచ పటంలో సమున్నత స్థాయికి తీసుకెళ్లిన విజన్, సాంకేతికత, పాలన, ఆర్థిక వృద్ధిపై ఆయనకున్న లోతైన అవగాహన కారణంగానే ఈ ఆహ్వానం వచ్చినట్టు సమాచారం. కేటీఆర్‌ను విశిష్ట వక్తగా పిలవడం తమకు గౌరవంగా భావిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.
ఈ ఏడాది కాన్ఫరెన్స్‌లో జెరోధా వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ప్రధాన వక్తగా ఉంటారు. గతంలో పియూష్ గోయల్, నికేశ్ అరోరా, హర్ష్ జైన్ వంటి ప్రముఖులు ఈ వేదికపై మాట్లాడారు. ఇటీవలే హార్వర్డ్ ఇండియా కాన్ఫరెన్స్‌కు కూడా ఆహ్వానం అందిన కేటీఆర్, గత ఏడాది ఆక్స్‌ఫర్డ్ ఇండియా వీక్‌లో ప్రసంగించి అందరి ప్రశంసలు అందుకున్నారు.



# నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా... ఇంత దౌర్జన్యం అవసరమా?

**మొదటిపేజీ తరువాయి**




పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశించారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసులు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా

- **తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్!**
- **ఇది పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి అని వ్యాఖ్య**
- **అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి అరెస్ట్ చేయడం దారుణమన్న జగన్**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్‌ను వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. పండుగ సమయంలో అర్ధరాత్రి పూట ఇళ్ల తలుపులు బద్దలుకొట్టి, ఎలాంటి చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ నిరంకుశ ధోరణికి స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "జర్నలిస్టులు నేరస్తులు కాదు, ఉగ్రవాదులు అంతకన్నా కాదు. అయినా వారి పట్ల ఇంత కఠినంగా వ్యవహరించడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతారు. అంతేకాకుండా, మీడియా వర్గాలలో భయాందోళనకర వాతావరణం నెలకొంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.
ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని జగన్ హితవు పలికారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించాలని, చట్టబద్ధమైన పాలనను కొనసాగించాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని జగన్ గట్టిగా డిమాండ్ చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, కానీ చట్టాన్ని అమలు చేసే విధానంలో హుందాతనం, పారదర్శకత ఉండాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





# పోతుగల్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

- **మొదటి బహుమతి ఒగ్గు అఖిల మల్లేశ్వరి ఐదు వేల రూపాయల నగదు షీల్డ్**
- **రెండవ బహుమతి నేరెట్ల దీపిక, సోను నగదు 3000, షీల్డ్**
- **మూడవ బహుమతి కావలి శ్రీజ, మౌనిక నగదు 2000, షీల్డ్**
- **నాలుగో బహుమతి నేదునూరి మంజుల, కేశపల్లి చంద్రకళ, నగదు 1000 షీల్డ్**
- **పోతుగల్ గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు, ఉప సర్పంచ్, నేరెట్ల సావిత్రి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 14(ప్రజాస్వరం):**
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోతుగల్ గ్రామమ సర్పంచ్ పామెన నరసింహులు, ఉప సర్పంచ్, నేరెట్ల సావిత్రి ఆధ్వర్యంలో బుధవారం భోగి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి ఉగ్గు అఖిల మల్లేశ్వరి 5000 రూపాయలు నగదు షీల్డ్ సర్పంచ్ పామెన నరసింహులు చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా రెండవ బహుమతి నేరెట్ల దీపిక సోను 3000 రూపాయలు నగదు షీల్డ్ అందుకున్నారు మూడవ బహుమతి కావలి శ్రీజ మౌనిక నగదు 2000, షీల్డ్ అందుకున్నారు. నాలుగో బహుమతి నేదునూరి మంజుల కేశపల్లి చంద్రకళ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం ముందు నుండి పోతుగల్ గ్రామ మహిళలు రకరకాల ముగ్గులు వేసి గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు పాలకవర్గం నుండి ప్రశంసలు పొందారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పోతుగల్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని గ్రామ ప్రజలు సర్పంచికి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని భోగి పండుగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల మహిళలు సర్పంచ్ పామేన నర్సింలు కు పోతుగల్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పామేనా భార్గవరామ్, కావలి శ్రీను పోతుగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీరంపల్లి యాదయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నేరెట్ల రాజు, సయ్యద్ ఆసిఫ్, సయ్యద్ యసాన్, మహమ్మద్ ముస్తఫా, మహమ్మద్ ముని షరీఫ్, పోతుగల్ గ్రామ పాలకవర్గం సభ్యులు కుమ్మరి చంద్రశేఖర్, మూడవ గోపాల్, పోతుగల్ గ్రామ మహిళలు ప్రజలు భారీ ఎత్తున ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.

# ఇందుర్తి హరిహర క్షేత్రం లో గోదా కళ్యాణం

**చిగురుమామిడి, జనవరి 14(ప్రజాస్వరం):**



భోగి పండుగ సందర్భంగా ఇందుర్తి హరిహర క్షేత్రం లో వేద పండితులు గుజ్జ రాజయ్య, కిరణ్ శర్మ అయ్యగార్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని హరిహర క్షేత్ర ఆలయంలో అభిషేకం, గోదా కళ్యాణం, సుదర్శనయజ్ఞం ప్రత్యేక పూజలు అంగరంగా వైభంగా రంగుల హరివిల్లు గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, వార్డ్ మెంబర్లు, నారాయణపూర్ సర్పంచ్ హేమా పుష్ప అశోక్ ఇందుర్తి భక్త జన బృందం తో ఘనంగా పూజలు నిర్వహించారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

**నందిపేట్ జనవరి 14(ప్రజాస్వరం):**
కంఠం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ఫ్రెండ్స్ యూత్ దుబ్బ గల్లి జట్లు అడగ ఫ్రెండ్స్ యూత్ విజేతగా నిలవగా దుబ్బగల్లి రన్నర్ గా గెలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సాయినాథ్ విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపోటములు సహజం అని ఆటలు మానసికంగా, శారీరంకంగా ఉత్తేజపరుస్తాయి అని అన్నారు.



# అయ్యప్ప ఇరుముడి కార్యక్రమానికి ముఖ్య అతిథి గాయత్రి రవి కుమార్ యాదవ్

**మక్తల్ ప్రతినిధి జనవరి 14(ప్రజాస్వరం):**
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మకర సంక్రాంతి సందర్భంగా 14వ ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మకూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గాయత్రి రవి కుమార్ యాదవ్ అయ్యప్ప ఆలయ ధర్మకర్త గాడి లక్ష్మీనారాయణ గురుస్వాములు కూరగాయల రఘు, చందు గౌడ్, దివాకర్, మాజీ అయ్యప్పలు ఎస్టిడి శ్రీనివాస్, జిన్నారం శ్రీనివాస్, బాలు మొబైల్, ఖానాపురం గోవర్ధన్ గౌడ్, సందీప్ రెడ్డి, చక్రి, జూరాల నరసింహ, శ్రావణ్, అలాగే ఇరుముడి సందర్భంగా అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు సద్దల వెంకట రాములు అన్నదానం చేయడం జరిగినది.



# తాళ్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా



- **గ్రామ సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ వెల్లడి.**
- **సంక్రాంతి పండుగ సందర్భంగా నాగుల కట్ట చెరువు నుండి తాళ్లపల్లి పురవీధుల్లో విధి దీపాలు.**
- **ప్రజల ఇబ్బంది తొలగించిన వైనం**
- **ఇట్టి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పాలకవర్గం**
- **ముందుండి పనులు చేపట్టడంతో పాలకవర్గానికి రుణపడి ఉంటానని వెల్లడి.**
- **నూతన సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల**
- **సంతోషం వ్యక్తం చేస్తున్న తాళ్లపల్లి గ్రామ ప్రజలు.**


**రంగారెడ్డి ప్రతినిధి, జనవరి 14(ప్రజాస్వరం):**
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ తమ స్వంత డబ్బులతో గ్రామపంచాయతీ పరిధి నుండి అనగా నాగుల కట్ట చెరువు నుండి గ్రామపంచాయతీ అన్ని వార్డుల్లో వీధి దీపాలు వేయించారు. అదేవిధంగా గ్రామంలోని రోడ్లపై మట్టి పోసి రోడ్లను నూతనంగా మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్, మంగళవారం ప్రజాస్వరం విలేకరితో మాట్లాడుతూ తాళ్లపల్లి గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామంలోని మిత్ర చైతన్య యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ముందుండి గ్రామాభివృద్ధికి పాటుపడడంతో ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి నాగులకట్ట చెరువు నుండి వీధి దీపాలు లేక తాళ్లపల్లి గ్రామ ప్రజలు కాక తిమ్మారెడ్డి గూడ, వెంకమ్మగూడ, తదితర గ్రామాలకు వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని సర్పంచ్ గుర్తు చేశారు, ప్రస్తుతం తాను తాళ్లపల్లి సర్పంచ్ పదవి చేపట్టిన మొదటి సారి ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ పాలకవర్గం ముమ్మరమైన చర్యలు చేపట్టినందుకు సర్పంచ్ కందికంటి స్వాతి మాణిక్యం గౌడ్ పాలకవర్గానికి గ్రామ యువతకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మునుముందు అభివృద్ధి కార్యక్రమాలకు యువజన సంఘాలు యువత ముందుండి కార్యక్రమాలను చేపట్టిన అప్పుడే తాళ్లపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం తాళ్లపల్లి గ్రామాభివృద్ధికి ముందుండి చేసినటువంటి యువకులకు నాయకులకు పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# పండగ రోజు కూడా పాత చింతకాయ పచ్చడేనా!




**తూప్రాన్ 14( (ప్రజా స్వరం) :**
పాత కౌన్సిలర్లకు టికెట్లు ఇస్తే గెలిచేనా, పార్టీ ఏదైనా గతంలో చేసిన పరిపాలన ప్రజల్లో వ్యతిరేకత వార్డు అభివృద్ధి సరిగా లేకపోవడం, నేను అనే అహంకారం, అవినీతి ప్రజలకు అందుబాటులో లేకపోవడం, కార్యకర్తల్లో కమ్యూనికేషన్ గ్యాప్, అన్ని చూసి ఓటు వేస్తారని రాజకీయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, బిఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా, ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన, మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి మళ్ళీ పోటీ చేస్తే 99 శాతం వ్యక్తులు ఓటమి పాలయ్యారు .ఇప్పుడు మున్సిపాలిటీలో కూడా ఒకసారి గెలిచి పరిపాలన చేసిన వ్యక్తులు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే గెలవడం సాధ్యమేనా అని, రాజకీయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ప్రజలు మార్పు కోరుకుంటున్నారు ప్రజల్లో గతంలో చేసిన పరిపాలన నచ్చక కొత్త వ్యక్తులకు ఓటు వేస్తే పార్టీ ఏదైనా నిండా మునిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, పార్టీ పెద్దలు పాతవారికి కాకుండా కొత్త గెలుపు గుర్రాలకు అవకాశం ఇచ్చి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటారో లేక ఒంటెద్దు పోకడలకు పోయి నిండా మునుగుతారో పార్టీ అధినాయకత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలు చాలా తెలివైన వారని పైకి మాటలు నీకే ఓటు వేస్తామని చెప్పినా ఓటు రూపకంగా వారి ఆలోచనలు వారి హక్కును తెలియజేస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఎన్నికలు చాలా ఖరీదైనవి గా మారిపోవడంతో ఒకసారి ఎన్నికల్లో గెలిచి మళ్ళీ పోటీ చేద్దాం అనుకునే ఆశావాహులుఏ పార్టీ అయినా సరే ఆచితూచి అడిగేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని విశ్లేషకుల సలహా,,



## దెబ్బతిన్న అచ్చంపేట రోడ్డు



**మాసాయిపేట, జనవరి 14 ( ప్రజాస్వరం) :**
మండలంలోని అచ్చంపేట రోడ్డు భారీ వాహనాల ప్రయాణంతో దెబ్బతిన్నది. మాసాయిపేట నుంచి అచ్చంపేట వరకు ప్రధాన రహదారి దెబ్బతిని కంకర తేలింది. భారీ వాహనాలు వెళ్తుండడంతో పూర్తిగా దెబ్బతినిపోయిందని వాహనదారులు పేర్కొన్నారు. వాహనాల నియంత్రణ లేకపోవడంతో రోడ్డు దెబ్బతిని పోతున్నట్లు పేర్కొంటున్నారు. అధికారులు వాహనాల నియంత్రణ చేస్తూ రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని కోరుతున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు



**తూప్రాన్, జనవరి 14(ప్రజా స్వరం ) :**
తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ వెంకట రత్నపూర్ గ్రామాల కాంగ్రెస్ బీజేపీ నాయకులు బుధవారం ఉదయం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్‌రావు సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. కోకాపేట నివాసం వద్ద గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామం మరియు వెంకటరత్నాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బిజెపి నాయకులు కార్యకర్తలు నరేందర్ రెడ్డి, రామలింగారెడ్డి, నాగులపల్లి సిద్దిరాం రెడ్డి, బెస్త విజయ్, సాకలి భూషణ్, లక్ష్మణ్, కుమ్మరి మహేష్, కుమ్మరి సత్యనారాయణ, శ్రీకాంత్, నరేష్, కురుమ శ్రీశైలం, సంజీవులు, లంబడి శంకర్, సార్థకాల రామచందర్, నరసింహులు, భీమ్లా, బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వారికి గులాబీ కండువా వేసి బి పార్టీలోకి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన తన్నీరు హరీష్ రావు గారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ వెంకటరత్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మహేందర్ రెడ్డి, ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ రమేష్, వెంకటరత్నాపూర్ ఉపసర్పంచ్ మహేష్, ఇస్లాంపూర్ వార్డ్ నెంబర్ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ నాగేష్, బి నరేష్ గౌడ్ పాల్గొన్నారు

## చైనా మాంజ తగిలి మహిళకు గాయాలు

**చేగుంట, జనవరి 14 ( ప్రజా స్వరం ) :**
ప్రభుత్వం నిషేధించిన చైనా మంజను వినియోగించడంతో చేగుంట మండల కేంద్రంలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ కుడి కాలుకి తీవ్ర గాయాలు, అధిక రక్తస్రావమైన అయిన ఘటన బుధవారం చేగుంటలో చోటుచేసుకుంది. గాలిపటం ఎగురవేసిన సమయంలో తెగిపడడంతో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన చేరి మన్నెమ్మ కుడి కాలుకి లోతైన గాయాలు ఏర్పడి అధిక రక్తస్రావం జరిగింది. పక్కనే ఉన్న మరో బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ చైనా మంజ వాడకం కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## పాడే మోసిన ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 14 (ప్రజాస్వరం) :**
ఆప్కారి యాదగిరి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు గజ్వేల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆప్కారి కానిస్టేబుల్ యాదగిరి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆప్కారి యాదగిరి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా, రాష్ట్ర నాయకులు ఖజా విరాసత్ అలీ ,భూపాల్ రెడ్డి తదితరులున్నారు.

## ఉత్సాహంగా ఆర్‌పీఎల్ క్రికెట్ పోటీలు



**రామాయంపేట,జనవరి 14 (ప్రజాస్వరం) :**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గల స్థానిక క్రీడా మైదానంలో జరుగుతున్నఆర్ పి ఎల్ (రామాయంపేట ప్రీమియర్ లీగ్) సీజన్4 పోటీలు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. ఈ మ్యాచ్‌లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ అనంతరం విజేతలకు ఆయన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మెదక్ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు సహకారంతో రామాయంపేట క్రీడా మైదానాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. క్రీడల పట్ల ఎమ్మెల్యేకు ఉన్న మక్కువతో త్వరలోనే గ్రౌండ్‌కు కొత్త శోభ రానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాలు జొన్నల, ఆర్‌పిఎల్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్‌పల్లి అడవి ప్రాంతంలో పులి సంచారం



**గజ్వేల్/కుకునూర్ పల్లి, ( ప్రజాస్వరం) :**
గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూర్పల్లి మండలం మాత్ పల్లి గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్టు ఆనవాళ్లు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ముజీబ్, ఫారెస్ట్ బీట్ అఫిసర్లు చంద్రశేఖర్ , జ్యోతి, రవి ,సురేష్‌లు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జాగ్రత్తలు పాటించాలని గుంపులు గుంపులుగా వెళ్లాలని వారు సూచించారు.అలాగే సీసీ కెమెరాలను పులి సంచరించే ప్రాంతాల్లో పెట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు



## రోడ్డు ప్రమాదంలో అడవి జింక

**తూప్రాన్, (ప్రజాస్వరం) :**
రోడ్డు ప్రమాదంలో అడవి జింక మృతి చెందిన ఘటన ,మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కల్లకల్ సరిహద్దు లో చోటు చేసుకుంది. రోడ్డు పైకి వచ్చిన జింక ను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం తో తీవ్ర గాయలతో జింక రెండు గంటల పాటు ప్రాణాలతో తల్లడిల్లిన జింక చివరికి చనిపోయింది. గమనించిన స్థానికులు రెండు గంటల పాటు ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేసిన ఎవరు స్పందించకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.



## అదుప్పతప్పి లారీ బోల్తా



**తూప్రాన్ జనవరి 14 (ప్రజా స్వరం ) :**
తూప్రాన్ మున్సిపాలిటీలో ని వెంకటాపూర్ శివారులో తూప్రాన్ నుండి నర్సాపూర్ వెళ్తున్నా లారీ డ్రైవర్ నిద్ర మత్తు లో ఈత వనం ముందు ఉన్నారు కలవర్ట్ ను ఢీ కొనడం తో బోల్తా పడింది ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో
# ముంచుకొస్తున్న 'మున్సి'పోల్స్..!

- రిజర్వేషన్లపై ఎడతెగని ఉత్కంఠ
- ఆశావహుల్లో పెరుగుతున్న ఆశలు
- గెలుపుగుర్రాల కోసం పార్టీల వేట
- ప్రధాన సమస్య మెయిన్ రోడ్డు వెడల్పు

**రామాయంపేట, జనవరి 14 ( ప్రజాస్వరం) :**

నిర్వహణపై సోషల్ మీడియాలలో ఎన్నికల షెడ్యూల్ సంకేతాలు వెలువడుతుండటంతో రాజకీయ వాతా వరణం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యంగా మున్సి పాలిటీల్లో రిజర్వేషన్ల ఖరారు అంశం ఆశావహుల్లో ఉత్కంఠను పెంచుతోంది. రిజర్వేషన్ రొటేషన్ కార ణంగా కొన్ని స్థానాల్లో కొత్త ముఖాలకు అవకాశాలు పెరుగుతుండ గా, మరికొన్ని చోట్ల సీనియర్ నేతలకు నిరాశ తప్పడం లేదు. మున్సిపల్ ఎన్నికలు స్థానిక రాజ కీయాలకే కాకుండా రాష్ట్ర రాజకీయాలపై ప్రభా వం చూపనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. అభి వృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలే ప్రధాన అజెండాగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక రామా యంపేట మున్సిపాలిటీలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకీ ఉత్కంఠ భరితంగా మారుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే రంగంలోకి దిగడంతో పట్టణమంతా ఎన్ని కల సందడితో కిటకిటలాడుతోంది. ఇప్పటికే టికెట్ల ఆశతో పలువురునేతలు పార్టీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గత పాలకమండలి పనితీరు ను పురపాలక సంఘ కార్యా రామాయంపేట మున్సిపల్ కార్యాలయం ప్రజలు గమనిస్తున్న నేపథ్యంలో, అభివృద్ధి హామీ లతో పార్టీలు ఓటర్ల ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. రానున్న రోజుల్లో ప్రచారం మరింత ఊపందుకునే అవకా శాలు కనిపిస్తున్నాయి.

**అభ్యర్థుల ఖరారుపై కసరత్తు..**

ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వార్డు స్థాయి లో బలమైన అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఉన్నాయి. గెలుపు గుర్రాలను గుర్తించే పనిలో పడ్డారు. స్థానికంగా పట్టున్న నేతలు, ప్రజల్లో గుర్తింపు ఉన్న యువ నాయ కులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆర్థికంగా పోటీలో తట్టుకునే నాయకులు, సామాజిక సమీకరణాలకు అను గుణమైన అభ్యర్థులకోసం పార్టీల మధ్య పోటీ మొదలైంది. ఈసారి ఎన్నికల్లో ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. పట్టణ అభివృద్ధిపై స్ప ష్టమైన దృక్పథం కలిగిన నాయకత్వాన్ని ఎన్నుకో



వాలనే చర్చ ప్రజల్లో మొదలైంది. ముఖ్యంగా యువత, మహిళలు ఎన్నికలపై ఆసక్తిగా చర్చిం చుకుంటు న్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి సమ స్యలు ప్రజలను వేధిస్తు న్నాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ సమస్యలే ప్రధాన అజెండాగా మా రనున్నాయి. ప్రజలు తమ సమస్యలను పరిష్కరిం చే నిజమైన నాయకుడెవరో అన్నదానిపై చర్చిం చుకుంటూ, ఈసారి ఓటు విలు వను గుర్తుచేసు కుంటున్నారు. మున్సిపల్ ఎన్నికల లో మెదక్ చౌరస్తా నుండి పట్టణంలోకి వెళ్లే ప్రధాన రోడ్డు సెంటర్ పాయింట్గా మారనుంది. కొన్నేళ్లుగా రోడ్డు వెడల్పు చేపడాతమంటూ కాలం గడుపుతు న్న రాజకీయ పార్టీలకు ఓటు ద్వారా ప్రజలు గట్టి సమా ధానం చెబుతారన్న సంకేతాలు కన కన బడుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2వతేది అక్టోబర్ 2023 లో అప్పటి మంత్రి హరీష్ రావు చేతులమీదుగా రోడ్డు వెడల్పు పనులకు శంకు స్థావన చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక... 24వ తేదీ మార్చి, 2025 సంవత్సరంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతులమీదు గా మరోసారి శంకుస్థాపన చేశారు. 40 ఫీట్ల కొలతతో రోడ్డు వెడల్పు చేసేందుకు మార్కులు చేసినప్పటికీ అది అక్కడే ఆగిపోయింది. అందుకే రానున్న ఎన్నికల్లో ప్రజలు అన్ని రాజ కీయ పార్టీలకు, స్థానిక నాయకులకు ఓటు ద్వారా సమాధానం చెబుతామని సోషల్ మీడియాలలో తో పాటు, బాహాటంగానే తమ వాణిని వినిపిస్తా మన్నారు.



# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

**తూప్రాన్, జనవరి 14 (ప్రజా స్వరం) :**

తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు బుధవారం రోజు గజ్వేల్ BRS ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో అధ్యక్షుడు సతీష్ చారి అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది బిజెపి యువకులు పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎ స్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికీ గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి గారు బిఆ ర్ఎస్ పార్టీలో చేరిన వారి పేర్లు అన్వేష్ రెడ్డి, వినోద్ కుమార్, రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, సంతోష్ పొన్నాల, కృష్ణ, బొగ్గుల సత్యనారాయణ నల్ల శ్రీను, తప్ప నరేష్, తప్ప నాగరాజు, శ్రీకాంత్, బొడ్ల రాజు, నల్ల రాజు, రాములు, బాబు, హరీష్, భాను, బాలేష్, స్వర్గం రాజు, నరేష్, సాయి దుర్గ, పాపారావు, నర్సింలు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, అడవి సత్యనారా యణ, కే రాజు, చింతల అజయ్ లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ పట్టణం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి యువకులు చేరడాన్ని స్వాగతించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది ఈరోజు బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో కి చేరుతున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ లో దాదాపు 200 కోట్ల రూపాయల అభి వృద్ధితో కేసీఆర్ తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చారన్నారు, కాంగ్రెస్ 2 సంవత్సరాల ప్రభుత్వంలో తూప్రాన్ గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లకు పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇచ్చిన నిధులు గుండు సున్నా 0 అని ఎద్దేవా చేశారు బిజెపి ఎంపీ రఘునందన్ రావు కేవలం మాటలకే పరిమితమని, పార్లమెంట్ ప్రజ లకు అందుబాటులో ఉండని వ్యక్తి రఘు నందన్ రావు అని అందుకే బిజెపి నుండి చాలామంది బిఆర్ఎస్ లోకి వస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపీ కి మాటలు తప్ప చేతలు అభివృద్ధి చేయడం చేతకాదాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమని తెలిపారు కెసిఆర్ బిఆర్ఎస్ గజ్వేల్ మున్సిపాలిటీలో మరియు తూప్రాన్ మున్సిపాలిటీలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని, కెసిఆర్ టిఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్య మని యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. గజ్వేల్ తూప్రాన్ మున్సిపాలిటీలలో గులాబీ జెండా తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సంక్షేమమని తెలిపారు రాబోయే ఎన్నిక లలో తూప్రాన్ మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు ప్రజలు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల విధానాల వలన ఇబ్బందులు పడుతున్నారని , అభి వృద్ధి సంక్షేమం అందక ప్రజలు, రైతులు సతమతమవుతున్నారని వ్యాపారస్తులు తమ వ్యాపారాలు దివాలా తీస్తున్నాయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందారని తెలిపారు మున్సిపాలిటీలోని ప్రతి యువకుడు మహిళలు ప్రజలు ఆలోచించి అభివృద్ధి సంక్షేమం చేసిన వారికి ఓటు వేయాలని తెలిపారు అబద్ధాలు , ఆసత్యా లు చెప్పే వారికి ,కులమతాల మధ్యల చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే వారికి ఓట్లు వేయవద్దని ప్రజలను కోరారు. మరోసారి మోసం చేయడానికి అబద్ధాలు చెప్పడానికి బిజెపి కాంగ్రెస్ నాయకులు ఓట్ల వస్తారని వారికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని గజ్వేల్ తూప్రాన్ ప్రజలను కోరారు.

# రాంపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**చేగుంట, జనవరి 14 ( ప్రజా స్వరం ) :**

చేగుంట మండలం రాంపూర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా గ్రామపం చాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ కాశ బోయిన నాగమణి సుదర్శన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశ బోయిన నాగమణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీయాలని ఉద్దేశంతో నూతన పాలకవర్గం సహకారంతో గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించామన్నారు. సంస్కృతి సాంప్రదా యాలను కొనసాగించడం మన బాధ్యత అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ఐక్యతకు దోహదం చేస్తాయని తెలిపారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్ర మాలు మరెన్నో చేస్తామని పేర్కొన్నారు. సుమారు ఈ ముగ్గుల పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొ న్నారు. సంక్రాంతి పండగ సాంప్రదాయాలను ముగ్గులలో బసవన్న పతంగి ,గొబ్బెమ్మలు, భోగి మంటలు, లాంటి రకరకాల ముగ్గులతో నైపుణ్యా న్ని ప్రదర్శించారు. గ్రామంలో ముగ్గుల పోటీలలో ఇంతమంది పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. చేగుంట మండల వ్యవసాయ విస్తీర్ణ అధి కారులు మాధవి, కళ్యాణి, మాజీ సొసైటీ చైర్మన్ రఘు రాములు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిం చారు. మొదటి బహుమతి బిస్కి మోహ, ద్వితీయ బహుమతి చెంది రమాదేవి, తృతీయ బహుమతి బిస్కి లత విజేతలకు సర్పంచ్ నాగమణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు



నాగులు, శారద, నాగలక్ష్మి, బాలమణి, రజనీకాం త్ విజయ్ కుమార్ నరేష్, నాయకులు సుదర్శన్, రాములు, లక్ష్మయ్య, అశోక్, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

# ఆరోపణలు చేస్తే ఊరుకోం

- టిపిసిసి చౌదరి సుప్రభాతరావు

**రామాయంపేట. జనవరి14.( ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామయంపేట పట్టణంలో అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీ ఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకుల ను హెచ్చరించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ రామాయంపేట మున్సిపాలిటీలో రెండున్నర కోట్ల అవినీతి జరిగిందంటూ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సు ప్రభాత్ రావు ఖండించారు. అవినీతి జరిగినట్టు ఏవైనా ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని, దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, అలా కాకుండా కేవలం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని, స్థానిక ఎమ్మెల్యే కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై కానీ ఏమైనా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అవినీతి రహిత పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్య మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, సుంకోజు దామోదర్, దోమకొండ యాదగిరి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పోచమ్మల గణేష్, యేనిశెట్టి అశోక్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని, స్థానిక ఎమ్మెల్యే కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై కానీ ఏమైనా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# సర్పంచ్ చొరవతో గుంతలు మాయం

**తూప్రాన్ జనవరి 14 (ప్రజా స్వరం) :**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామ శివారు నుంచి కోనాయిపల్లి పిబి వరకు ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా గుంత లమయంగా మారడంతో వాహనదారు లు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు దుస్థితి కారణంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన మల్కాపూర్ ఆదర్శ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ బుధవారం స్వయంగా స్పందించి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను మట్టితో పూడ్చించారు. దీంతో వాహనదారులు, ప్రజలు కొంత వరకు ఉపశమనం పొందారు. గ్రామ ప్రజలు సర్పంచ్ చొరవను అభినంది స్తూ, శాశ్వతంగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు.

## సంక్రాంతి ఉత్సవాలకు
# రామలింగేశ్వరాలయం ముస్తాబు

**తూప్రాన్ జనవరి 14( ప్రజా స్వరం):**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ శివారులోని రామలింగేశ్వరాలయం విశిష్ట ప్రాచుర్యం పొందింది. ఇక్కడ పూజలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరి సిరిసంపదలతో పాటు ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో ప్రతిఏటా మకర సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఏర్పాట్లు చేశారు . ఈ ఉత్సవాలకు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ శివారులో శతాబ్దాల క్రితం భూమి నుంచి 300 అడుగుల ఎత్తులో రామలింగేశ్వరాలయా న్ని నిర్మించారు. పూర్వకాలంలో శ్రీరామచంద్రు డు దండకారణ్యంలో తిరుగుతున్నప్పుడు ఈ ఆలయంలో పూజలు చేసినట్లు ప్రతీతి. నాటి నుంచి శివాలయం పేరు రామలింగేశ్వరాల యంగా మారినట్లు పురాణ కథల ద్వారా తెలు స్తోంది. ఇక్కడ మునీశ్వరులు తపస్సు చేసిన చోట వాల్మీకం(పుట్ట) ఏర్పాడింది. ఈ ఆలయం నుంచి సమీపంలోని చెరువు వరకు సొరంగం ఉంది. మునులు ఈ మార్గం గుండానే వెళ్లి చెరువులో స్నా నాలను చేసేవారని ప్రసిద్ధి. ఆలయానికి పశ్చిమ ముఖద్వారం ఉంది. ఇలాంటి ఆలయాలు చాలా అరుదుగా ఉంటాయని పెద్దలు అంటున్నారు. పశ్చిమ ముఖద్వారం కలిగిన శివాలయంలో పూజలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయ ని భక్తుల విశ్వాసం. మండలం పాటు దీక్షల అనంతరం ఈ ఆలయంలో రాత్రి నిద్రించిన వారికి మునులు భజనలు, సంకీర్తనలు చేసినట్లు వినిపిస్తాయని పెద్దలు చెబుతున్నారు. ప్రతి సంవ త్సరం ఈ ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహి స్తారు. కోర్కెలు నెరవేరిన భక్తులు రామలయం, శివాలయంలో మండపం తదితర పునరుద్ధరణ పనులు చేయించారు.

**మహిమాన్వితుడు..**

రామాలింగేశ్వరాలయంలో భగవంతుని భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి కోరిన కోర్కెలు నేరవేరుతాయని ప్రగాడ విశ్వాసం. దీంతో హై దరాబాద్, సికింద్రాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాలతో పాటు ఇతర జిల్లాల భక్తులు ప్రతి నెల ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, హోమం తదితర పూజలు నిర్వహిస్తున్నారు.

**15 నుంచి ప్రత్యేక పూజలు**

ఈ నెల 15న గురువారం గణపతి పూజ, పు న్యాహవచనము, ఆఖండ దీపారాధన, రుద్రా భిషేకం, బండ్లు, బోనాలు, 16న శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం, దేవతామూర్తులకు అభిషేకం, గోపాల కాల్వలు, ఊరేగింపు, 17న శనివారం రుద్రగణపతి, నవగ్రహ హోమం, రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని పూజారి సలాక ఆత్రేయశర్మ, తెలిపారు. తదితర కార్య క్రమాలు ఉంటాయన్నారు. మూడు రోజుల మందునుంచే చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999